# విశాల భారతి


తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 12.08.2025 | 24 క్యారెట్లు 10,228.00 | కిలో వెండి 1,27,000 | 30 °C | సంపుటి:3 | సంచిక:225

www.vishalabharati.com


## ఘోర రోడ్డు ప్రమాదం.. అక్కడికక్కడే ముగ్గురు మృతి



- ఓఆర్ఆర్ వేగంగా దూసుకుపోయే వాహనాలకు నిలయం
- సోమవారం జరిగిన ఒక ప్రమాదం ముగ్గురి జీవితాలను బలిగొంది
- కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు పక్కన మొక్కలు నాటుతున్నారు
- ముగ్గురు కార్మికులను వేగంగా వచ్చి ఒక డీసీఎం వాహనం ఢీకొట్టింది
- ఈ ఘటనలో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు
- ఓఆర్ఆర్ వంటి హైవేలపై వేగ పరిమితిని తప్పకుండా పాటించాలి

2 లో



### కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది

# ఒక్కొక్కరికి రూ. లక్ష సాయం

- తాజాగా నిరుద్యోగుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది
- ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఆర్థికంగా అండగా నిలుస్తోంది
- మెయిన్స్ పరీక్షకు ప్రిపేర్ అయ్యేందుకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున పంపిణీ చేసింది
- మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించిన 178 మంది అభ్యర్థులకు చెక్కులు అందజేశారు
- రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పేరుతో కొత్త పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది
- అప్లై చేసుకోవాలంటే అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రంలో శాశ్వత నివాసి అయి ఉండాలి

2 లో

తెలంగాణలో సివిల్ సర్వీసెస్ పరీక్ష కోసం శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు రేయింబవళ్లు కృషి చేస్తున్న అభ్యర్థులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. వారి కోసం 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పేరుతో కొత్త పథకాన్ని ఇటీవల అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం కింద సివిల్స్ పరీక్షల్లో ప్రిలిమ్స్ క్వాలిఫై అయి మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థుల శిక్షణ కోసం రూ.1 లక్ష అందిస్తుంది. తాజాగా సివిల్స్-2025 మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించిన 178 మంది అభ్యర్థులకు అధికారులు చెక్కులు అందజేశారు.

- విశాలభారతి, స్టేట్ బ్యూరో



## కాంగ్రెస్ 6 గ్యారంటీలతో దిగజారిన తెలంగాణ

- తెలంగాణ అభివృద్ధిలో తీవ్రమైన క్షీణత కనిపిస్తోంది
- ఇదంతా చూడాల్సి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు
- కాగ్ నివేదిక అందుకు అద్దం పడుతోందని కేటీఆర్ అన్నారు
- ప్రభుత్వం చేతికానితనం కారణంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది
- కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం 6 గ్యారంటీలను ఇచ్చింది
- హామీలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తెలంగాణ అభివృద్ధిలో తీవ్రమైన క్షీణత కనిపిస్తోంది. ఇదంతా చూడాల్సి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు అని తాజా కాగ్ నివేదిక అందుకు అద్దం పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యం, చేతికానితనం కారణంగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో తెలంగాణ ఆదాయం బాగా తగ్గిందని కాగ్ నివేదికలో వెల్లడైందన్నారు.
'కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం 6 గ్యారంటీలను ఇచ్చింది. కానీ అదే హామీలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయి. ఆర్థిక రంగానికి హామీలే తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. తెలంగాణ ప్రభుత్వ ఆదాయం తగ్గుముఖం పడుతోంది, మరోవైపు అప్పులు

మిగతా 2 లో



## నాకు మంత్రి పదవి రాకుండా పుల్లలు పెట్టారు: రాజగోపాల్ రెడ్డి

- కాంగ్రెస్ లో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి
- నేతల వ్యాఖ్యలు పార్టీలో రోజు రోజుకీ పెరుగుతున్నాయి
- సొంత పార్టీ ఎమ్మెల్యేల తీరు పైన పార్టీ నాయకత్వం ఆగ్రహం
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి పరోక్ష వ్యాఖ్యలు చేశారు
- ఈ అంశం పైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి స్పందించారు
- ఇప్పుడు రాజగోపాల్ రెడ్డి చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది
- క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి సంప్రదింపులు చేస్తున్నారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తెలంగాణ కాంగ్రెస్ లో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు పార్టీలో రోజు రోజుకీ పెరుగుతున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యేల తీరు పైన పార్టీ నాయకత్వం ఆగ్రహం గా ఉంది. మంత్రి పదవి ఆశించి భంగపడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఈ అంశం పైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి స్పందించారు. ఇప్పుడు రాజగోపాల్ రెడ్డి చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరే సమయంలో పార్టీ నాయకత్వం ఆయన కు మంత్రి పదవి పైన హామీ ఇచ్చింది.
కొద్ది నెలల క్రితం జరిగిన మంత్రివర్గ విస్తరణలో అవకాశం

మిగతా 2 లో

## కోమటిరెడ్డితో సినీ పంచాయతీ..!

- సినీ కార్మికుల వేతనాల వివాదంతో షూటింగులు ఆగిపోయాయి
- 30 శాతం వేతనాలు పెంచాలని కార్మిక ఫెడరేషన్లు డిమాండ్
- కార్మికులు షూటింగ్‌లకు వెళ్లకపోవడంతో చాంబర్ కూడా నిలిపివేసింది
- పలు దఫాలుగా కార్మికులు, నిర్మాతల మధ్య చర్చలు జరిగాయి
- నిర్మాతలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో సమావేశం అయ్యారు
- టాలీవుడ్ లో ఏర్పడిన వివాదంపై మంత్రి పూర్తిగా తెలుసుకున్నారు
- ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు



2 లో



## కేసీఆర్ ఫామ్ హౌస్ పాలిటిక్స్

- కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు
- ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా ముఖ్యనేతలతో భేటీ
- కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ పాల్గొన్నారు
- కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై కూలంకుషంగా చర్చించారు
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించారు
- దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే

మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
12.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## డీజే ఫోటోగ్రఫ ఈవెంట్స్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**కాప్రా, విశాలభారతి:** ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన డీజే ఫోటోగ్రఫీ ఈవెంట్స్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమ శేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి కుమార స్వామి,యాకయ్య, ఆనంద్ పాల్గొన్నారు.



# ఒక్కొక్కరికి రూ. లక్ష సాయం

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(%జూ=%) నిధుల ద్వారా యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు అర్హత సాధించిన రాష్ట్ర అభ్యర్థులకు ఈ పథకం రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తోంది. అందులో భాగంగానే ఈ ఏడాది మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించిన 178 మంది అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ. లక్ష సాయం చేశారు.

ఇక రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి అప్లై చేసుకోవాలంటే అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రంలో శాశ్వత నివాసి అయి ఉండాలి. అలాగే ఎస్సీ, ఎస్టీ, %జుఔ%, ఓబీసీ వర్గాలకు చెందినవారై ఉండాలి. అంతేకాక అభ్యర్థి యూపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. దాంతోపాటు దరఖాస్తుదారుల కుటుంబ వార్షిక ఆదాయం రూ. 8 లక్షల లోపు ఉండాలని నిబంధనలు పెట్టింది.

తెలంగాణ యువత దేశంలోనే అత్యుత్తమ స్థానానికి ఎదగాలని.. రాష్ట్ర గౌరవాన్ని పెంచాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో జరిగిన 'రాజీవ్ సివిల్ అభయహస్తం' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యువతే తెలంగాణకు బలమైన మానవ వనరులని, వారి కృషి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఐఏఎస్ అధికారులు సమాజాభివృద్ధి కోసం, పేదల జీవితాల్లో మార్పులు తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికారులు చిత్తశుద్ధితో.. నిబద్ధతతో పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయని స్పష్టం చేశారు.



'మానవత్వం' అనే కోణంలో పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తేనే మన జీవితానికి నిజమైన సార్థకత లభిస్తుందని అన్నారు. సమాజంలో ఎదురయ్యే ప్రతి సవాలును ఒక అవకాశంగా భావించి.. దానిని సమాజ అభివృద్ధికి ఉపయోగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క యువ ఐఏఎస్ ఆఫీసర్లకు సూచించారు.

- కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది
- తాజాగా నిరుద్యోగుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది
- ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఆర్థికంగా అండగా నిలుస్తోంది
- మెయిన్స్ పరీక్షకు ప్రిపేర్ అయ్యేందుకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున పంపిణీ చేసింది
- మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించిన 178 మంది అభ్యర్థులకు చెక్కులు అందజేశారు
- రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పేరుతో కొత్త పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది
- అప్లై చేసుకోవాలంటే అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రంలో శాశ్వత నివాసి అయి ఉండాలి

# కాంగ్రెస్ 6 గ్యారంటీలతో దిగజారిన తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇది రాకెట్ శాస్త్రం మాత్రం కాదు. అందరికి అర్థమయ్యే లెక్కలు, వివరాలే. కాంగ్రెస్ నేతల అనుభవ లేమి, పాలనా వైఫల్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పతనం అవుతోంది.

కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2,738 కోట్లు మిగులు బడ్జెట్ చూపించారు. కానీ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ముగిసే సమయానికి తెలంగాణకు రూ.10,583 కోట్ల ఆదాయ లోటు వచ్చింది. ఈ ప్రభుత్వం ఇప్పటికే రూ.20,266 కోట్లు అప్పుగా తీసుకుంది. ఇది వార్షిక లక్ష్యంలో 37.5 శాతం. మరోవైపు రాష్ట్రంలో పన్నేతర ఆదాయాలు తీవ్రమైన తగ్గుదలను సూచిస్తున్నాయి. రూ.2,26,720 కోట్ల బడ్జెట్‌లో కేవలం 3.37 శాతం మాత్రమే ఆదాయాన్ని సాధించారు.

ఒక కొత్త రోడ్డు వేయకుండా, ఒక కొత్త ప్రాజెక్ట్ ప్రారంభించకుండా, విద్యార్థులకు మంచి భోజనం ఇవ్వకుండానే ఈ ప్రభుత్వం ఏకంగా రూ.20,266 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఖర్చు చేసిన డబ్బు ఎక్కడికి పోతోంది? ఆర్థిక వ్యవస్థ ఈ విధంగా కుప్పకూలిపోవడానికి కారణం ఏంటి? తెలంగాణ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందని, గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నేతలు ఈ పరిస్థితిని ఎలా వివరించగలరు?. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు దీనికి వారి వద్ద ఉన్న పరిష్కారం ఏంటో స్పష్టంగా చెప్పగలరా?' అని కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నేతలను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనపై కేటీఆర్ పలుమార్లు విమర్శలు గుప్పించారు. ఢిల్లీకి నోట్ల మూటలు మోసేందుకు పదే పదే ఢిల్లీకి వెళ్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రాజెక్టులు చేపట్టకుండా, రైతులు, మహిళలకు హామీలు అమలు చేయకుండా పైసలు ఎక్కడికి పోతున్నాయి అని కేటీఆర్ ప్రశ్నించారు.

# కోమటిరెడ్డితో సినీ పంచాయతీ..!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** సినీ కార్మికుల వేతనాల విషయంలో ఏర్పడిన వివాదంతో సినిమా షూటింగులు ఆగిపోయాయి. 30 శాతం వేతనాలు పెంచాలని కార్మిక ఫెడరేషన్లు డిమాండ్ చేస్తున్నాయి. కార్మికులు షూటింగ్‌లకు వెళ్లకపోవడంతో చాంబర్ కూడా షూటింగ్‌లను నిలిపివేసింది. పలు దఫాలుగా కార్మికులు, నిర్మాతల మధ్య చర్చలు జరిగాయి. అయితే నిర్మాతలు చాలా ఇబ్బందుల్లో ఉన్నామని ఇప్పుడు 30 శాతం వేతనాలు పెంచలేమని అంటున్నారు. పదిహేను శాతం వరకూ పెంచుతామని చెబుతున్నారు. కానీ కార్మిక ఫెడరేషన్లు అంగీకరించడం లేదు. ఎప్పుడో మూడేళ్ల కిందట జీతాలు పెంచారని .. మూడేళ్ల తర్వాత పెంచుతామన్నారని గుర్తు చేశారు. మూడు ఏళ్లు దాటిపోయినా ఏమీ మాట్లాడకపోవడంతో సమ్మె నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అంటున్నారు.

ఈ సమస్యపై టాలీవుడ్ నిర్మాతలు కొంత మంది మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో సమావేశం అయ్యారు. కార్మిక సంఘాల తరపున వల్లభనేని అనిల్ కూడా మంత్రితో సమావేశానికి వచ్చారు. టాలీవుడ్ లో ఏర్పడిన వివాదంపై మంత్రి పూర్తిగా తెలుసుకున్నారు. సమస్యలు ఎన్ని ఉన్నా షూటింగ్‌లు నిలిపివేయడం మంచిది కాదన్నారు. పని చేస్తూనే చర్చలు జరుపుకోవాలని కోమటిరెడ్డి సలహా ఇచ్చారు. అన్ని వర్గాలకూ సమస్యలు ఉంటాయని.. ఇరు వర్గాలు చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు. నిర్మాతలు కొంత పెంచుతామని హామీ ఇస్తే.. కార్మిక సంఘాలు కొంత తగ్గించుకోవాలన్నారు. ఇలా రెండు వర్గాలు ఓ పాయింట్ వద్ద ఫైనల్ చేసుకుని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు.

ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, నిర్మాతలు సుప్రియ, జెమిని కిరణ్, దామోదర్ ప్రసాద్‌లతో కలిసి మంత్రిని కలిశారు. టాలీవుడ్‌లోని తాజా పరిణామాలపై చర్చించారు. మంత్రి, నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులు ఒకరి ఇబ్బందులను ఒకరు అర్థం చేసుకోవాలని, సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.



మంగళవారం మరోసారి చర్చలు జరపాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని దిల్ రాజుకు సూచించారు.

మంగళవారం మరోసారి రెండు వర్గాల మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ఈ చర్చలకు మంత్రి కోమటిరెడ్డి కూడా వస్తారని ఫెడరేషన్ ఛైర్మన్ వల్లభనేని అనిల్ అంటున్నారు. షూటింగులు ఆగిపోవడంతో సినీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ రోజూ పని దక్కడం కష్టమని ఇప్పుడు.. సమ్మె వల్ల ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు. నిర్మాతలు .. వేతనాలు పెంచితే తాము ఇక సినిమాలు తీయలేమని చెబుతున్నారు. ఫెడరేషన్ నాయకుల వల్లే సమస్యలు వస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఫెడరేషన్ల నాయకత్వాలు.. లక్షలకు లక్షలు వసూలు చేసి కార్డులు ఇస్తున్నాయని.. తాము ప్రతిభ ఉన్న వారినే షూటింగుల్లో పెట్టుకుంటామని అంటున్నారు. ఇలాంటి సమస్యతో చర్చలు ముందుకు సాగడం లేదు. మంత్రి కోమటిరెడ్డి కల్పించుకోవడంతో.. మంగళవారం అయినా సమస్యకు పరిష్కారం వస్తుందని ఆశిస్తున్నారు.

# నాకు మంత్రి పదవి రాకుండా పుల్లలు పెట్టారు: రాజగోపాల్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

దక్కలేదు. ఆ తరువాత నుంచి రాజగోపాల్ రెడ్డి తనకు ఇచ్చిన మంత్రి పదవి హామీ.. విస్మరణ గురించి ప్రస్తావన చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ పైనా పరోక్ష వ్యాఖ్యలు కొనసాగిస్తున్నారు. మరో పదేళ్లు తానే సీఎం అంటూ రేవంత్ ఓ సమావేశంలో వ్యాఖ్యానించగా.. కాంగ్రెస్ లో ఇది కుదరదంటూ కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియా జర్నలిస్ట్ లపై రేవంత్ ఫైర్ అయితే.. ఇది సరైన విధానం కాదని రాజగోపాల్ రెడ్డి సోషల్ మీడియాలో పోస్టు చేసారు. ఇక.. తాజాగా డిప్యూటీ సీఎం భట్టి ఒక ఇంటర్వ్యూలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పైన స్పందించారు. దీనికి రాజగోపాల్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. "కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్న వాస్తవాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించిన మీకు ధన్యవాదాలు. నాకు మంత్రి పదవి ముఖ్యం కాదు. ప్రజలు తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నారు. తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశిస్తున్నాను.." అంటూ చేసిన ట్వీట్ ఇప్పుడు పార్టీ శ్రేణుల్లో వైరల్ గా మారుతోంది. అటు రాజగోపాల్ రెడ్డి తో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి సంప్రదింపులు చేస్తున్నారు. దీంతో.. రాజగోపాల్ రెడ్డి పైన ఎలాంటి నిర్ణయం వస్తుందనేది ఉత్కంఠగా మారుతోంది.

# ఘోర రోడ్డు ప్రమాదం.. అక్కడికక్కడే ముగ్గురు మృతి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రోడ్డుపై వాహనం నడిపే వారే కాదు.. రోడ్డుపై పనులు చేస్తున్న వారు.. కాలినడకన ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. మనం రోడ్డుకు పక్కనే వెళ్తున్నాం కదా.. మనకు ఏమవుతుందిలే అనుకొని నిర్లక్ష్యం వహిస్తే అది పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉంటుంది. తాజాగా ఓఆర్ఆర్‌పై ఎప్పటిలాగే తమ పనులు చేస్తున్న ఆ ముగ్గురిని డీసీఎం వ్యాన్ ఢీ కొట్టింది. దీంతో అక్కడే వారు తమ ప్రాణాలను వదిలారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే..

హైదరాబాద్ శివారులో ఉన్న ఔటర్ రింగ్ రోడ్ (ORR), వేగంగా దూసుకుపోయే వాహనాలకు నిలయం. అయితే.. ఇదే రహదారిపై సోమవారం మధ్యాహ్నం జరిగిన ఒక ఘోర ప్రమాదం ముగ్గురి జీవితాలను బలిగొంది. మేడ్చల్ జిల్లాలోని కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు పక్కన మొక్కలు నాటుతున్న ఒడిశాకు చెందిన ముగ్గురు కార్మికులను అతి వేగంగా వచ్చిన ఒక డీసీఎం వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఆ ముగ్గురు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.




రోడ్డు ప్రమాదాలు కేవలం వాహనం నడిపే వారి నిర్లక్ష్యం వల్ల మాత్రమే కాదు, కొన్నిసార్లు రోడ్డుపై ఉన్న అవగాహన లోపం వల్ల కూడా జరుగుతాయి. ఈ ప్రమాదాన్ని ఉదాహరణగా తీసుకుంటే.. వాహనం నడిపేటప్పుడు కొన్ని విషయాలను తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. ఓఆర్ఆర్ వంటి హైవేలపై వేగ పరిమితిని తప్పకుండా పాటించాలి. వేగం పెరిగే కొద్దీ ప్రమాదాల శాతం పెరుగుతుంది. డ్రైవర్లు అలసిపోయినప్పుడు వాహనం నడపడం చాలా ప్రమాదకరం. ఇలాంటి సమయాల్లో నిద్రమత్తులో వాహనం అదుపు తప్పి ప్రాణాలు కూడా పోవచ్చు. రోడ్డు పక్కన పనిచేసే కార్మికులకు తగిన రక్షణ కవచాలు, హై-విజిబిలిటీ జాకెట్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉంది. ప్రయాణిస్తున్నప్పుడు ఎప్పుడూ రోడ్డుపై దృష్టి పెట్టాలి.

ముఖ్యంగా పనులు జరుగుతున్న ప్రాంతాల్లో వేగాన్ని తగ్గించి, అత్యంత జాగ్రత్తతో ప్రయాణించాలి. ఈ సంఘటన తరువాత పోలీసులు డీసీఎం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని.. కేసు నమోదు చేశారు. ఈ ప్రమాదానికి కారణం అతివేగం, నిద్రమత్తు అనే ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఈ కూలీలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి ఒడిశా నుంచి ఇక్కడికి వచ్చారు. ఈ ప్రమాదం వారి కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి.

## ఇందిరా ఫర్టిలైటీ ఇవిఫ్ సెంటర్‌నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**కాప్రా, విశాలభారతి:** ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పరిమల్ నగర్ దగ్గర లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా ఫర్టిలైట్లు ఇవిఫ్ సెంటర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా నిర్వహకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగ్ అంకారి, తిరుపతి, గణపతి, క్రంతిర్మయి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, లక్ష్మి నారాయణ పటేల్ ,కుమార స్వామి, రహీం తదితరులు పాల్గొన్నారు.



## భూగర్భ డ్రైనేజి చాంబర్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలి



**నాచారం, విశాలభారతి:** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ లో జరుగుతున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంలో కార్పొరేటర్ ఇంజినీరింగ్ అధికారులకు భూగర్భ డ్రైనేజి చాంబర్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జి ఎచ్ ఎం సి, కాప్రా సర్కిల్ ఏఈ శ్రవంతి స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, చిగుళ్ల శ్రీనివాస్, భూమండ్ల శ్రీశైలం, దూసరి యాదగిరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మెండ రఘు, శ్రీకాంత్,తునికి బాలచందర్, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగు మాత్రలు పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఉప్పల్, విశాలభారతి:** ఉప్పల్ మార్కెట్ వద్ద గల జిల్లా పరిషత్ సెకండరీ హై స్కూల్ లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమం నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో మాత్రల పంపిణీ చేస్తామని, 1-19 సంవత్సరాలున్న వారంతా ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి, రక్తహీనతను అధిగమించేందుకు, రోగనిరోధక శక్తి పెంచేందుకు ఇవి దోహదపడతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓసి. ఉమా,స్కూల్ హెడ్ మాస్టర్ అశోక్,డిఎంహెచ్ఓ సత్యవతి, డియో కౌశిక్ , ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డి రా సౌశిల్యా ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూర్ పట్టణ జమా మస్జిద్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**తొర్రూర్, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో స్థానిక జామా మస్జిద్ నూతన కమిటీని పట్టణ కేంద్రానికి చెందిన ముస్లిం సోదరుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్,ఉపాధ్యక్షులు ఎండి మౌలానా పాషా,ఎండి షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్,సహాయ కార్యదర్శిగా మహమ్మద్ యాకూబ్ పాషా, కోశాధికారిగా గౌస్ మొహినోద్దీన్,సహాయ కోశాధికారిగా,ఏస్ డి.చాంద్ పాషా,కమిటీ మెంబర్స్ ఎండి అబ్దుల్ గని, ఎండి అమినుల్ ఇస్లాం, ఎండి ఎజాజ్, ఎండి యాకూబ్, ఎండి ఇమ్రాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీం, ప్రధాన కార్యదర్శి అమీర్, కోశాధికారి గౌస్ మోహినోద్దీన్ ల్లు సంయుక్తంగా మాట్లాడుతూ.. కమిటీ ఎన్నికకు సహకరించిన తోటి ముస్లిం సోదరులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ,మాపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామని,మస్జిద్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఆన్లైన్ అండ్ జిరాక్స్ సెంటర్ ప్రారంభం

**మహబూబాబాద్, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గుండుర్ ఎస్బిఐ బ్యాంకు సెంటర్ వద్ద సోమవారం వినాయక ఆన్లైన్ మరియు జిరాక్స్ సెంటర్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. స్థానికులు, వ్యాపారవేత్తలు, యువత ఉత్సాహంగా హాజరై వేడుకకు విశేష రాగాలు నింపారు. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలతో ఘన స్వాగతం అందుకున్నారు. ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయగానే చప్పట్లు, శంఖధ్వనులు, వేదమంత్రాలు మార్మోగాయి. ప్రారంభ వేదిక పూలతో, రంగురంగుల దీపాలతో అలంకరించబడింది. కొత్తపల్లి సదాశివ చారి అయ్యగారి వేదమంత్రాల నడుమ గణపతి పూజా కార్యక్రమం నిర్వహించబడింది. లూనావత్ లింగు సతీమణి వినోద ప్రత్యేక పూజలో పాల్గొని సెంటర్ విజయవంతం కావాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సుధాకర్ నాయక్ మాట్లాడుతూ, "నేటి డిజిటల్ యుగంలో గ్రామీణ ప్రాంతాలకు ఆన్‌లైన్ సేవలు అత్యవసరం. రేషన్ కార్డు, ఆధార్, పాస్‌బుక్ ప్రింటింగ్ వంటి అవసరాలను ఇక్కడే తీర్చుకోవచ్చని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని" అన్నారు. కార్యక్రమంలో వీరు నాయక్, విజయ్ నాయక్, మంగీలాల్ నాయక్, శ్రీను నాయక్, కిషన్ నాయక్, సతీష్ నాయక్, దేవి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంచి, సెంటర్ ప్రారంభోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య జరిపారు.



# కేసీఆర్ ఫామ్ హౌస్ పాలిటిక్స్

- కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు
- ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా ముఖ్యనేతలతో భేటీ
- కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ పాల్గొన్నారు
- కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై కూలంకుషంగా చర్చించారు
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించారు

(మొదటి పేజీ తరువాయి)

ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు సమాచారం.

రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు విచారించిన ఈ కమిషన్.. ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
12.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily




# ఫ్లైఓవర్ రోడ్డుకు మరమ్మతులు చేయాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి వినతిపత్రం
- అందజేసిన మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌లు

**మేడిపల్లి, విశాలభారతి:**
ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి నారాపల్లి వరకు గల ఎలివేటెడ్ కారిడార్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని కోరుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సచివాలయంలోని ఆయన కార్యాలయం లో మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు తోటకూర వజ్రేష్ యాదవ్ ,మందమల్ల పరమేశ్వర్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుకూలంగా స్పందించి వెంటనే రోడ్డును మరమ్మత్తు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఫ్లైఓవర్ పనులను చేసే విధంగా కేంద్రమంత్రి తో మాట్లాడతానని చెప్పారు.




# యువకులకు వాలీబాల్ కిట్టు పంపిణీ

**చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి - ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్**

**వాజేడు, విశాలభారతి:**
మండల పరిధి పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల యువత చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలను వినియోగించ రాదు, తమ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించవలెను ట్రిపుల్ రైడ్ ప్రయాణం, అలాగే వాహనాలు కు సంబందించిన పేపర్స్ ఇన్సూరెన్స్ డ్రైవర్ లైసెన్సు వాహన లైసెన్స్ కలిగి ఉండవలెను అలాగే అమ్మాయిల జోలికి వెళ్ళరాదు పోక్సో ఆక్ట్ పైన అవగాహనా కలిగి ఉండాలని యువతకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ములుగు గౌరవ ఎస్ పి ఏర్పాటు చేసినటు వంటి అభయ మిత్ర కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం రాంపురం లో ఏర్పాటు చేసి కడేకల్ యువతకి వాలీబాల్ కిట్ ఇచ్చారు.




# నులి పురుగులను నిర్మూలిద్దాం

- అధికారులు సమన్వయంతో కృషి చేసి నులి పురుగుల నిర్మూలనకు కృషి చేయాలి
- కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
అధికారులు సమన్వయంతో కృషి చేసి నులి పురుగుల నిర్మూలనకు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. ఈనెల 9న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ , జూనియర్ కళాశాల రాజేంద్రనగర్ బాయ్స్ 1లో నులి పురుగుల దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఒక సంవత్సరం పిల్లలు మొదలుకొని 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండ జోల్ మాత్రలు ఇవ్వాలన్నారు. ఈ మాత్రలతో పిల్లల్లో నులి పురుగుల సమస్య, రక్తహీనత, బుద్ధి మాంద్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ షీబా , ఆర్ఎల్సి జహీర్ , ప్రిన్సిపాల్ ఫకీర రత్లవత్ , కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి , అల్లే శ్రీలత , ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండల కేంద్రంలోని దేవులమ్మ నాగారం గ్రామ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నూతన పాలకవర్గ ఆ దేవాలయ ప్రభుత్వ అధికారి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మరియు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రెడ్డి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన పన్నాల రాజిరెడ్డిని మరియు పాలవర్గ సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. తదనంతరం వారు మాట్లాడుతూ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ దేవాలయ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్.. గేదె మృతి



**తిరుమలగిరి, విశాలభారతి:**
విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు సుమారు 80 వేల రూపాయల విలువైన పా డి గేదె మృతి చెందిన సంఘటన సోమవారం నాడు తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి రైతు మేడే మదార్ తెలిపిన వివరాల ప్రకారం తమ వ్యవసాయ బావి వద్ద విద్యుత్ అధికారుల నిర్లక్ష్య మూలంగా ఆదివారం రాత్రి విద్యుత్ తీగ తెగిపోవడంతో తీగ కువిద్యుత్ రావడం వల్ల మేతమేయడానికి వెళ్లిన పాడి గేదె విద్యుత్ షాక్ గురై మృతి చెందిందని రైతు తెలిపారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు, గేదె మృతి చెందిన అనంతరం అధికారులు నామాత్రంగా వచ్చి చూసి వెళ్లారు తప్ప విద్యుత్ తీగను తొలగించలేదని ఆయన చెప్పారు. సంబంధితధికారులు తమకు న్యాయం చేసి విద్యుత్ అధికారులపై చర్య తీసుకోవాలని కోరారు.

# పాఠశాలలో నులి పుగుల నివారణ కార్యక్రమం

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలంలోని స్థానిక హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల సింగరాజుపల్లిలో ఈరోజు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయుడు అంజయ్య బాస్కుల మరియు జే. సుజన ఎచ్ఎ (ఎఫ్) గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండోజల్ మాత్రలను వేయించారు. తదుపరి పిల్లలకు తమ చేతులు శుభ్రం చేయడం గురించి ఆరోగ్యం , సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ , వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనీ తెలియజేశా రు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ సజీనా,ఆశా వర్కర్ శారద, అంగన్వాడీ టీచర్ శ్రీలత, రాపాక శ్రీలత, ఆయా లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.



# పంద్రాగస్టుకు ఏర్పాట్లు చెయ్యండి



- జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వి.ఐ.పిలు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. త్రాగునీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిథి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని తెలిపారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. వేదికను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. వేడుకల్లో శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ సునీల్ కుమార్, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ.కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అందరూ మొక్కలు నాటాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి మొక్కలు నాటాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం నార్సింగిలోని కొత్త చెరువు, కోకాపేట సరస్సు పునరుద్ధరణ కోసం హెచ్ఎండిఏ ధ్రువంష్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సరస్సు పునరుద్ధరణ పనులలో భాగంగా జంగిల్ క్లియరెన్స్, పాక్షికంగా పూడికతీత పనులు, మొక్కలు నాటడం, సోలార్ కెమెరాలు, గేట్లు, సెక్యూరిటీ గార్డు కంటైనర్లు, ఫ్లోటింగ్ ఎరేటర్లు, ఫ్లోటింగ్ ట్రీట్మెంట్ వెట్ల్యాండ్స్ వంటివి ఏర్పాటు చేశారు. ధ్రువంష్ సంస్థ నీటిపారుదల శాఖ నుండి సలహాలు తీసుకుంటూ, హెచ్ఎండిఏ లేక్ ప్రొటెక్షన్ కమిటీ పర్యవేక్షణలో ఈ పనులను చేపడుతోంది. ఈ సందర్భంగా వనమహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, మున్సిపల్ మేనేజర్ నాగేంద్రబాబు, డి ఈ నరేష్, ఏఈ శ్రీనివాస్, జే ఓ కృష్ణయ్య, నాయకులు ముంగి జయపాల్ రెడ్డి, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నమడూర్ పాఠశాలలో ఐఐటి ఫౌండేషన్ కోర్స్




**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలంలోని చిన్నమడూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ కోర్సును పాఠశాల ప్రధానోపాధ్యాయులు, దేవరుప్పుల మండల ఎంఈఓ జి. కళావతి ప్రారంభించారు. 60 వేల రూపాయల విలువైన కోర్స్ మెటీరియల్‌ను దాతల సహాయం తో విద్యార్థులకు అందజేశారు. ఈ విద్యా సంవత్సరం చివరిదాకా గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టులతో కూడిన ఎంబైపిసి ఐఐటి ఫౌండేషన్ శిక్షణను విద్యార్థులకు అందించనున్నారు. సబ్జెక్టు టీచర్లు విద్యార్థులకు శిక్షణ ఇస్తారని, బి రజినీకాంత్ కోర్సు ఇన్చార్జిగా పనిచేస్తున్నారని, ప్రతి నెల విద్యార్థులకు ఓఎంఆర్ షీట్ తో కూడిన పరీక్ష నిర్వహిస్తామని, సమాధాన పత్రాలను కొరియర్ ద్వారా హైదరాబాదుకు పంపిస్తామని, వాటిని ఐఐటి మెటీరియల్ అందించిన సంస్థ జాతీయస్థాయిలో మూల్యాంకనం చేస్తుందని, ఈ కోర్సు ద్వారా విద్యార్థులలో పోటీ పరీక్షలను రాయగలిగే సామర్థ్యం పెరుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. సుప్రీంకోర్టు అడ్వకేట్ ఈటూరి శ్రీనివాసరావు 30 వేల రూపాయలు అందించి తోడ్పడ్డారని, టీచర్ మాలతీలత, లయన్ సుధాకర్ రెడ్డి మరో పదివేలు అందించారని ఈ సందర్భంగా తెలిపారు. తమ పిల్లలకు ఐఐటి ఫౌండేషన్ కోర్స్ అందించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలకు మించి చక్కటి విద్యా బోధన అందిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నిండిపోతారని తల్లిదండ్రుల నుండి రంబోజి గూడెంకు చెందిన రవి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో చైర్మన్ శోభ, ఉపాధ్యాయులు ఆర్. సత్యనారాయణ, ఆర్. సుమతి, ఆనంద్ ప్రసాద్, ఏ. ప్రవీణ్ కుమార్, పి ప్రవీణ్, ఏ. వరలక్ష్మి, సిహెచ్ సురేష్ బాబు, ఆర్. సరిత, ఐ అరుణోదయ కుమారి, డి నళిని, డి. రాజేశ్వరి, బి. రాజమణి పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
స్కూటీని టిప్పర్ ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని సరూర్నగర్ ప్రాంతానికి చెందిన బోన్సాయి జంగయ్య నార్సింగి లోని రాయల్ ఫంక్షన్ హాల్ నార్సింగి రోటరీ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో రోటరీ సమీపంలో వెనుక నుంచి వచ్చిన టిప్పర్ స్కూటీని ఢీకొంది. ఈ ప్రమాదంలో జంగయ్య టిప్పర్ కింద పడటంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు మృతదేహాన్ని పోస్టుమార్టం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు కేసు దర్యాప్తులో ఉంది.

# కమర్షియల్ టాక్స్ కాలనీలో పర్యటించిన కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని కమర్షియల్ టాక్స్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు సోమవారం ఉదయం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జలమండలి మేనేజర్ రాజుతో కలసి కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం లేకపోవడంతో మురుగునీరుతో కాలనీవానులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలపడంతో వెంటనే స్పందించిన కార్పొరేటర్ కమర్షియల్ టాక్స్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణానికి లెవెల్స్ పరిశీలించి ఎస్టిమేషన్స్ రూపొందించాలని అధికారులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సంక్షేమ సంఘం సభ్యులు యం వెంకట్ రెడ్డి, కే వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,టీ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



- హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

మంగళవారం
12.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com




## రాఖీ కట్టి తిలకం దిద్దిన కల్లెం సుజాత రెడ్డి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** సోమవారం ఉదయం టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు తెలంగాణ అర్బన్ ఫైనాన్సు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చెల్లా నరసింహారెడ్డి నివాసంలో రాఖీ కట్టి తిలకం దిద్ధి శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కల్లెం సుజాత రెడ్డి.

# యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం



**తొర్రూర్, విశాలభారతి:** రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఇది రాష్ట్ర ప్రభుత్వానికి అరిష్టమని రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి,బహుజన సామాజిక కార్యకర్తలు సురేష్ బాబు ,సంతోష్ ,బాలాజీ లు రైతులతో కలిసి తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు వద్ద పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూరియా షాపు ముందు రోడ్డుమీద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో రైతులకు యూరియా అందించటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు అన్నారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్ ద్వారా అధిక ధరలకు ప్రైవేట్ షాపులు అమ్ముతున్నారని దీన్ని అధికారులు అరికట్టాలని వారు అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ప్రైవేటు షాపులు యూరియాను అమ్ముతున్నాయని, దీనిని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్యలో రైతుల జీవితాలు ఆగమవుతున్నాయని అన్నారు. షాపు నిర్వాహకులు యూరియాను ఇచ్చేటప్పుడు యూరియాతోపాటు గుళికలో లింకులు పెట్టి ఇస్తున్నారని రైతులు అనవసరంగా డబ్బులు పోగొట్టుకుంటున్నామని వాపుతున్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు నిర్వహిస్తారని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాకన్నా, వీరన్న రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దోమల బెడద తీరేదెప్పుడు



**పెద్ద అంబర్పేట, విశాలభారతి:** పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీలో పారిశుద్ధ్య లోపంతో దోమల బెడద తీవ్రంగా ఉందని, దీనిపై మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు పిల్లి శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మున్సిపల్ కమిషనర్‌కు లేఖ రాశారు. మున్సిపాలిటీలోని ప్రజల ఆరోగ్యం భద్రతకు ముప్పు కలిగించే విధంగా ఉన్న ప్రస్తుత పరిస్థితులపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగునీరు నిలిచిపోవడం వంటి సమస్యల వల్ల దోమల సంఖ్య విపరీతంగా పెరిగిందని, ఇది ప్రజలకు డెంగ్యూ, మలేరియా వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతోందని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్రీనివాస్ యాదవ్ పలు సూచనలు చేశారు.

## ఉప్పల్ ప్రధాన రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే



**ఉప్పల్, విశాలభారతి:** వర్షంతో ఉప్పల్ ప్రధాన రహదారి గుంతలు పడి అతలాకుతలం కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రోడ్డునీ పరిశీలించారు. గుంతలను పుడ్చి వేయాలని అధికారులకు సూచించారు. అధికారులు వెంటనే చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని చిన్నారి మృతి

### హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** చెత్త సేకరించే ట్రాక్టర్ ఢీకొనడంతో మూడేళ్ల బాలిక మృతి చెందిన సంఘటన సోమవారం హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సత్యనారాయణ, తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలో నక్కర్త మేడిపల్లి, గ్రామానికి చెందిన వన్నాడపు బీరప్పకు భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రెండవ కూతురు అవంతిక, (3) ఇంటి ముందు ఆడుకుంటూ ఉండగా గ్రామపంచాయతీ చెత్త సేకరించే ట్రాక్టర్ ఒక్కసారిగా ఢీకొనడంతో తీవ్రంగా గాయాల పాలు కావడంతో కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




## స్కూల్‌కి దారి ఇవ్వాలని విద్యార్థుల నిరసన



**నాచారం, విశాలభారతి:** నాచారంలోని వెస్లీ స్కూల్ విద్యార్థులు,పూర్వ విద్యార్థులు సోమవారం స్కూల్ కు దారి కావాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. దాతల సహాయంతో నడుస్తున్న పేదల పాఠశాలకు దారి లేకుండా పోయిందని,ప్రభుత్వం స్కూల్ వరకు సిసి రోడ్డు వేసి మధ్యలోనే ఆపేసిందని పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై వారి ఆందోళన తీవ్రమైంది.

## సీఎంను వివాహానికి ఆహ్వానించిన టీపీసీసీ ప్రతినిధి



**ఎల్బీనగర్ విశాలభారతి:** జక్కిడి ప్రసన్న రెడ్డి – ప్రభాకర్ రెడ్డి కుమారుడైన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి – దివ్య రెడ్డి వివాహం ఈనెల 17వ తేదీన శంషాబాద్ జిఎంఆర్ అరేనలో జరగనున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కుటుంబ సమేతంగా కలిసి వివాహానికి ఆహ్వానించడం జరిగింది.

## పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలి




**తొర్రూర్, విశాలభారతి:** తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు కోఆర్డినేటర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులతో సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కార్యకర్తలతో సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకాన్ని ఎగరేయడానికి గ్రామం నుండి పట్టణం వరకు ప్రతి స్థాయిలో సమైక్యంగా పని చేయాలి. వ్యక్తిగత విభేదాలు పక్కన పెట్టి, ఒకే లక్ష్యం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. తాటాకు చప్పులకు నేను భయపడను. ప్రజల ప్రేమ, మద్దతే నాకు బలం. ఎలాంటి అవరోధాలు ఎదురైనా వెనుకడుగు వేయను. ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నా కృషి కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కోసం గాంధీ–నెహ్రూ స్ఫూర్తి తో నా విలసమైన జీవితాన్ని అంకితం చేసుకున్నాను అని నాయకులకు, కార్యకర్తలకు, గుర్తు చేశారు.. ఈ %ఖ% సందర్భంగా పట్టణ అధ్యక్షులు,వార్డు కోఆర్డినేటర్లు తమ ప్రాంతాల వారిగా పార్టీ పరిస్థితులపై, బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. పార్టీ పట్ల కార్యకర్తల ఉత్సాహం చూసి సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ సందేశం చేరేలా తలుపు తట్టి ప్రచారం చేయాలి. ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం స్థానిక స్థాయిలోనే కృషి చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,వార్డు కోఆర్డినేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు,యువజన నాయకులు, మహిళా నాయకులు,పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# సబ్సిడీ పరికరాలను రైతులు ఉపయోగించు కోవాలి



**కురవి, విశాలభారతి:** సాగులో యాంత్రీకరణలో భాగంగా ప్రభుత్వంహౌ రైతులకు అందించే సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలనిహౌ మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి కోరారు. కురవి రైతు వేదికలో జరిగిన విలేకరుల సమావేశంలో డివిజన్ వ్యవసాయ అధికారి విజయచందర్ తో కలిసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం సబ్సిడీతో యంత్ర పరికరాలను అందించకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నకుహౌహౌఅండగా నిలవడానికి,హౌహౌసీజన్లో సాగు పనులు ముమ్మరంగా కొనసాగుతున్న క్రమంలో దుక్కులు దున్నడం, కలుపు తీయడం, పిచకారీ చేయడం, ఇలాంటి పనులు కూలీలు లేకుండా రైతు ఒక్కడే చేసుకోలేడు , మార్కెట్ లో ఎన్ని పరికరాలు వచ్చినా అవి రైతులకు అందుబాటు ధరలో లేక,హౌ హౌ రైతులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో కూలీల ఖర్చును, కొరతను అధిగమించడానికి తెలంగాణ ప్రభుత్వం రైతన్నకు చేయూత నివ్వడానికి రాయితీతోయంత్ర పరికరాలనుహౌఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా, సన్నా, చిన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీతో, మిగతా రైతాంగానికి 40 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తున్నట్లు తెలియజేశారు. మరిపెడ డివిజన్ కు 57 కోట్ల రూపాయలతో 63 రోటవేటర్స్, 178 తైవాన్ పవర్ స్ప్రేర్స్, పవర్ వీడర్స్ 3, చేతి పంపులు 10, కొరకు మండలాల వారిగా ఆసక్తి ఉండి, అర్హులైన రైతులుహౌహౌఈనెల 16 వరకు ఆయా మండల వ్యవసాయ అధికారులకు, లేదా వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలనిహౌ హౌ కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేశ్వరి, విజయేందర్, రవళి పాల్గొన్నారు.



## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

### గ్రామ శాఖ అధ్యక్షుడిగ సామ సంతోష్ ముదిరాజ్ ఎన్నిక

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో సోమవారం ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగ సామ సంతోష్ ముదిరాజ్ , ఉపాధ్యక్షుడిగా మాదారం యాదగిరి ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శిగా భాషామోని లింగం ముదిరాజ్ ,కార్యవర్గంలో సామ రాఘవేందర్ , నూకం శ్రీనివాస్ , నూకం యాదగిరి, సామ బాలకృష్ణ ముదిరాజ్ , సామ రఘు ముదిరాజ్ , నూకం రామస్వామి, గుండెమోని గణేష్ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. కమిటీనిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సామ సంతోష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల ఐక్యత కోసం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామ రాములు, నూకం యాదగిరి, సామ బాలకృష్ణ,సామ బాలరాజ్, నూకం మహేందర్,భాషమోని యాదగిరి, మేకం శంకర్, తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్ విశాలభారతి:** ఈనెల 19 నుండి 22 వరకు హైదరాబాద్ లో జరిగే సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో సిపిఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాటి నుండి నేటి వరకు నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడేది ఎర్రజెండా మాత్రమే అని ప్రపంచంలో అత్యంత కార్మికులు కలిగిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగు, త్రాగు నీరు కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐకే ఉందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలలో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కలకొండ సంజీవ,సిపిఐ నాయకులు బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు,కొండూరు వెంకటేష్,రోండీ నరసింహ,బోయ అంకులు,దాసరి అంజయ్య,నీల బిక్షపతి, బెదరకోట యాదయ్య, దాసరి యాదయ్య,ఉబ్బు దర్శన్,దాసరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## నులి పురుగుల నివారణతో ఆరోగ్యం

**తొర్రూరు, విశాలభారతి:** నులిపురుగుల నివారణతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు పేర్కొన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కమిషనర్ శ్యాంసుందర్, వైద్యాధికారి జ్వలితతో కలిసి డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడారు. ఏడాది పిల్లల నుంచి 19 ఏళ్ల వరకు ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజల్ మాత్రలను వేసుకోవాలని కోరారు. ఈ మాత్రలతో పిల్లల్లో నులి పురుగుల సమస్య, రక్తహీనత, బుద్ధి మాంద్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. 1 నుంచి 2 సంవత్సరాల్లోపు పిల్లలకు 200 మి.గ్రా, 3 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు 400 మి.గ్రా ఆల్బెండజోల్ మాత్రలు మధ్యాహ్నం భోజనం తరువాత వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జెల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రతీ సమస్య పరిష్కారిస్తా

**ఎల్బీనగర్, విశాలభారతి:** అకాల వర్షాల కారణంగా మన్సూరాబాద్ డివిజన్‌లోని పలు కాలనీలలో ఆయా కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి స్థానికంగా ఉన్న సమస్యలను పాదయాత్ర ద్వారా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చింతలకుంట దర్గా, సరస్వతి నగర్ SNR అపార్ట్మెంట్ రోడ్డు నుండి మన్సూరాబాద్ పెద్ద చెరువు మెయిన్ గేట్ వరకు రోడ్డు విస్తరణ పనులకు కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా, సరస్వతి నగర్ కాలనీ, వినాయక్ నగర్ సహా పరిసర ప్రాంతాల్లో డ్రైయినేజీ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. డివిజన్ లో శాశ్వత సౌకర్యాల కోసం కాలనీ సంక్షేమ సభ్యులతో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి సంబంధిత అధికారులకు సమాచారాలను చేరవేస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు శేఖర్ రెడ్డి, వేమారెడ్డి, జంకిలాల్, దయాకర్ రెడ్డి, శంకర్, నరేష్, శ్రీనివాస్ మరియు బిజెపి నాయకులు మునగాల హరీష్ రెడ్డి, నాంపల్లి రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.